# అందని స్వర్గం

డి. కామేశ్వరి



ఆశా డియర్,

ఎన్నాళ్ళయిందో నీకు ఉత్తరం వ్రాసి! ఇంత పెద్ద ఉత్తరాన్ని చూసి ఆశ్చర్యపోతున్నావా ? ఇన్నాళ్ళూ నీ ఉత్తరాలకి జవాబీయని నా అసమర్థతని మనసులో పెట్టుకొని, యిప్పుడింత పెద్ద ఉత్తరానికి కారణమేమియుంటుందానితర్కించుకుంటూంటావు అవునా ?.... అయినా, అసలు వ్రాయని నా ఉదాసీనతని యిప్పుడింత వ్రాసి విసుగెత్తించే నా బాధని అర్థంచేసుకుని క్షమించగల ఔదార్యం నీకుంది.

ఈ ఉత్తరం నీకు వ్రాస్తుంటే ఒక్కొక్కటే స్పష్టంగా, మసగ్గా ఎన్నో జ్ఞాపకాలు,—వాలెరులో, ఇంకా వెనకాల కడపలో—ఆ రోజుల మాటలు అనుభవాలు, అనుభూతులు అన్నీ నా కళ్ళ ముందు తిరుగుతున్నాయి. ఇన్నేళ్ళ కాలాన్ని వెనక్కి తిప్పి, మళ్ళీ అలా పాంబీచ్ యిసకలో యిద్దరం గుజ్జనగూళ్ళు కట్టుకుంటూ ఏదో పిచ్చిగ మాట్లాడుకుంటూంటే ఎంత బాగుణ్ణు! ఈరోజు ఆ కోరిక నాలో మరీ బలంగా రగుల్తోంది. ఆశా ! ఒక్కసారి నువ్వు నా దగ్గరకి రాగలిగితే, ఒక్కసారి మళ్ళీ మనిద్దరం, మిగతా మనుష్యులందరికీ దూరంగా ఒకర్నొకరు ఆనుకొని కూర్చుని మనసు విప్పి మాట్లాడుకో గలిగితే ....! కాని ఆ అదృష్టం లేదు. అందుకే ఈ ఉత్తరం.

వయసుతోపాటు బాధ్యతలు, వాటి వెంటపెట్టుకుని బాధలు ఎక్కువ వున్నాయి, డియర్ ! ఎందుకిలా పెద్దవాళ్ళమైపోయి బాధల్ని గుణించుకుంటున్నామో అర్థంగాదు .... ఏమిటోలాగుందికదూ, యీ ఉపక్రమణ ! ఏం చెయ్యమంటావు ? నన్ను ముంచెత్తే ఆలోచనల ఉప్పెనలో ఏది ఏమిటో తేల్చుకుని, ముందు వెనకలు నిర్ధారించి, కాగితం మీద పెట్టడానికి తగిన వోపిక, మనశ్శాంతి నాకు లేవు. నాలో అలజడి నువ్వూ కొంత పంచుకోక తప్పదు.

కొన్నేళ్ల క్రితం. పంచరంగులవి తప్పించి నలుపు తెలుపు సొదా కలలు యెరగని 'టీనేజ్' అది ! ఈ నేలకీ, నేలమీద మనుష్యులకీ, వాళ్ల ఆలోచనలకీ ఎంతో ఎత్తు మనం, మన ఆలోచనలు, మాటలు.

ఇప్పుడు తల్చుకుంటే ఒకోసారి నవ్వొస్తుంది. కాని, అప్పుడు ఎంత ఘాటుగా చర్చించుకునే వాళ్లం! అన్నీ మన మనుకున్నట్టే జరుగుతాయని, భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని ఏమిటో అంత ధీమా ! ఉదాహరణకి చూడు. ఎంత పెద్ద పదవున్నా, డబ్బున్నా కట్నం పుచ్చుకునేవాళ్ని పెళ్లి చేసుకోకూడదని ప్రతి స్త్రీ ప్రతిజ్ఞ చెయ్యాలని వాదించిన నువ్వు చివరికి ప్రసాద్‌ని చూశాక .... నిన్ను చెప్పాలని నా ఉద్దేశ్యం కాదు. కాని, ఆ రోజుల్లో మనం బతికిన అవాస్తవిక వాతావరణాన్ని ఆ తర్వాతి కాలం, పరిస్థితులు మనకి నేర్పిన గుణపాఠాల్ని గుర్తుచేసుకుంటున్నాను, అంతే.

కొత్తగా ఏమీ తెలియని అమాయిక బాల్యన్నుంచి ఇంద్రజాలంలాంటి యౌవనంలోకి అడుగుపెట్టిన క్రొత్తలో మనకి ఎదురయ్యే తెలియని అశాంతిని, శూన్యభావాన్ని, పుస్తకాల్లో చదివే అందమైన పడికట్టు మాటల్తో నింపుకుంటాం. ఏదో చెయ్యాలనే ఆవేశానికి, ఏమీ చేయలేని అశక్తతకి మధ్య నలిగిపోయే మనకి ఈ మాటలు, మహా ప్రవాహంలో కొట్టుకుపోయే చీమలకి గడ్డిపోచల్లా, ఆసరా కల్గిస్తాయి. వాటిని పట్టుకు వేలాడాలని చూస్తాం.

చివరి కవి గడ్డిపోచల్లాగే రాలిపోతాయి, ఆశా ! వాటిని నమ్మి మోసపోయిన మనం క్రిందపడి, తల బొప్పికట్టాక, చుట్టూ జూసి తెలివి తెచ్చుకోవాలి. అలా నిజాయితీగా పరిస్థితులకి తలొగ్గిన నువ్వు అదృష్టవంతురాలివి. నీ జీవితం నందనవనం కాకపోయినా, ముళ్లకంప మటుకు కాదు.

ఇంతవరకు ఇంకా ఆమాత్రం ధైర్యం, చేతకానితనాన్ని అంగీకరించగల శక్తి, నైతికబలం కుదుటబర్చుకోలేని నేను ఇలా బతుకుని సమస్యల కూడలి చేసుకొని, ఏ క్షణమే అఘాంతరాన్ని తెస్తుందో నన్న శాశ్వత భయంతో, ఆందోళనతో నెట్టుతున్నాను. కాని, దీనికంతకీ స్వస్తి చెప్పాలనే గాఢ వాంఛ అయితే నాకుంది. దాని కొక దారి కావాలి. అందుకు నీ సహాయం అర్థిస్తున్నాను, ఆశా !

ఇలా ఏమేమిటో చేతికి వచ్చిందల్లా వ్రాసుకు పోవడానికి, ఉచిత సహాయాలు కోరడానికి నీకన్నా ఎవరున్నారు నాకు ?

ఒకవిధంగా చూస్తే ఈ పరిస్థితి కల్గించింది నువ్వే. నువ్వు కావాలని పట్టుబట్టి అలా మమ్మిద్దర్నీ ఒకర్ని చెయ్యకపోతే ఈ పరిస్థితి వచ్చేది

# అందని ఫలాలు

కాదేమో ! తారదుల్లో ఇరడుకోరీ జయినాని బాధ్యతా మీమీదనే వేస్తున్నాను.

ఆహా, ఆరోజు గుర్తుందా ! విజయవాడ ప్లాట్ ఫారంమీద మద్రాస్ మెయిల్ ఆగింది. పట్ట పగలేమో అన్నట్లు కనిపించే ట్యూబ్‌లైట్ల కాంతి, విరామం ఎరుగని పంకాలు, టీ, పాన్ బీడావాళ్ల కేకలు, ఎక్కే దిగే జన కోలాహలం మధ్య, క్రిక్కిరిసి ఉన్న సెకండ్‌క్లాస్ కంపార్టుమెంటు కిటికీ లోంచి అతి ప్రయాసతో తల బయటికి దూర్చి, ఎంతకూ కనబడని నిన్ను విసుక్కుంటున్న నా కళ్లు దూరంగా స్లీపర్ కోచ్‌నుంచి వెతుక్కుంటూ వస్తున్న నీకన్నా ముందు నీ పక్క ఆరడుగుల మనిషి మీద నిలిచాయి.

ఆ తర్వాత కాసేపటికి 'మా మరిది వేణు, స్టేట్స్‌లో హిశాన్ పర్సన్—నా ప్రాణానికి ప్రాణం లీల, ఫైనల్ ఎం. బి !' మమ్మల్నిద్దర్నీ పరిచయం చేశావు. నీ నవ్వే కళ్లలో కాంతిని చూస్తే నాకు వెంటనే నువ్వేదో పెద్ద ప్లాను వేసినట్టు అనుమానం తట్టింది. అయితే నిజం చెప్పాలంటే ఆ అనుమానం ఎంతో తియ్యగా, చల్లగా, హాయిగా అనిపించిందనుకో. కాంతి చిమ్మే ఆ కళ్లు, ఎన్నడూ నవ్వు వీడనట్టుండే ఆ పెదాలు, సభ్య సంస్కారాలు ఉట్టిపడే ప్రవర్తన, ముఖ్యంగా నాకు నచ్చిన చదువు—ఆ క్షణంలో నాలో కలిగిన ఆనందోత్సాహాలకి అవి కారణాలేమో ! (కొంచెం అయినా మొహమాటం లేకుండా భర్తని ఎలా పొగుడుతూందో అని నవ్వుకున్నావు కదా !) ఎందుకు చెబుతున్నానంటే ఆ కాంతి చిమ్మే కళ్లు ఇప్పుడు కోపం చికాకుతో ఎర్రజీర తెచ్చుకునుంటాయేమో. ఆ పెదాలు నవ్వి ఎన్నాళ్లయిందో ! ఆఖరికి ఈ చదువులు ఎందుకు చదివామా అని తిట్టుకునే పరిస్థితిలో ఉన్నాం ఇద్దరం. ఈ తేడాలు తెలిపేందుకే వ్రాశాను.

ఆ రాత్రి యింటికి వెళ్లాక భోజనాలు అయి ముగ్గురం డ్రాయింగ్ రూంలో ఏవో కాలేజి మాటలు చెప్పుకునేవేళ హఠాత్తుగా నువ్వన్నావు—"వేణూ, లీలతో ఇంకో అర్ధగంట మాట్లాడావంటే నీచేత పెళ్లి చేసుకోమని, పల్లెటూళ్లో మకాం పెట్టి బీదలకి ఉచిత వైద్యం, తద్వారా దేశసేవ, మానవకళ్యాణం వగైరా చేస్తానని ప్రమాణము చేయించేస్తుంది ! జాగ్రత్త !— అన్నట్టు మీరూ డిటోయే కదూ ! మర్చిపోయాను !" మమ్మల్నిద్దర్నీ ఒకేవాదిరి అభిప్రాయాలు, భావాలు గల వాళ్లలాగ గుర్తించుకోడానికి నువ్వు చేసిన మాటల గారడీ అది !

మర్నాడు ప్రయాణం ఉన్నావన్న నన్ను పట్టుబట్టి మరిం రెండురోజు లుంచేశావు. లేకపోతే, నీమాట ఆసరాగా నేనే ఉండిపోయానేమో ! నా ఆదర్శాల సంకెళ్లు అప్పుడే క్రొద్దిగా బిట తీశాయనాలి. ఆయనని చూడాలని, ఆయన మాట వినాలని, నా ఆశయాలు, భావాలు ఆయనకి తెలియజెయ్యాలని ఏమిటో వెర్రి ఆరాటం !

ఒకరోజు రాత్రి, రేపు వూరికి వెడతాం అనగా ముగ్గురం కృష్ణ ఒడ్డుకి షికారు వెళ్లాం జ్ఞాపకముందా ! ఆరోజు పూర్ణిమ. 'వెన్నెలంతా పోసి యేరు నెమరేసింది.' అన్నట్టుంది కృష్ణ. చల్లటి గాలి గిలిగింతలు పెడుతుంటే అలా మూగగా నిలబడి పోయాను. ఆ తర్వాత మీ రిద్దరూ నాచేత బలవంతంగా పాడించారు.

'ఎవరో హాహా, ఈ నిశీధి వెగసి, నీడవోలె నిలిచి, పిలిచేరు లెవరో, మూగకనులతో వేచియుంటిని చూపులతో ఎవరో హాహా ! ఎవరో హాహా !'—నాకు మరీ నచ్చిన గేయం అందుకున్నాను. నాకే తెలియని బాధ వశ్యంలో 'ఎవరో, నా హృదయనాళ మేలా తునియలుగా నా నిర్జీవపు జీవితమ్ము నిట వదలుదురా !' అని పాడుతుంటే కళ్లు చెమర్చాయి. అంతవరకు నేను గుర్తించని నాలోని భయంకరమైన ఒంటరితనం ఒక్కసారి కట్టలు తెంచుకుని పాట రూపంలో బయటపడినట్టయింది. ఆ తర్వాత ఆయన తన్మయంలోంచి తేరుకుంటున్నట్టు కొద్ది క్షణాలు ఆగి నెమ్మదిగా 'రియల్లీ వండర్‌ఫుల్ !' అన్నప్పుడు నేనే ఏ లోకాల్లో తేలిపోయానో !

'వదినా, యీ వెన్నెల, చల్లగాలి, కృష్ణ, పాట, ఇదంతా చూస్తుంటే—' ఆయనేదో చెప్ప బోయారు.

'మిమ్మల్ని యెవరన్నా జంటగా పడవ షికారు పోదాం రమ్మని పిలుస్తున్నారా ?' నవ్వుతూ ఇద్దరివంకా చిలిపిగా చూస్తూ నన్నావు. నీ అర్థం చాలా స్పష్టంగా తెలిసిపోతూంది. నే నెంతో సిగ్గుపడ్డాను. ఆయన కూడా ముందు కొంచెం బిత్తరపోయి తర్వాత తేలిగ్గా నవ్వేసి 'మీ ఐడియా మెచ్చుకోవాల్సిందే !' అని హాస్యమాడ బోయారు.

"కాస్త వెన్నెల, కొద్దిపాటి చల్లగాలి, ఒక తియ్యని కంఠం—ఆమాత్రానికే మీ నిశ్చయాలు సడలిపోతే, ఇంక మీ బ్రహ్మచర్యం, దేశోద్ధరణ ఏంకావు !" గేలిచేశావు.

"అదే ఆలోచిస్తున్నాను !" అని తప్పించుకున్నారు గడుసుగా.

మర్నాడు నన్ను సాగనంపడానికి నువ్వు వనుందని ఇంటిదగ్గర ఆగిపోయి ఆయనని పంపించావు. మేమిద్దరం కారులో కూర్చొన్న అయిదు నిమిషాలకి ఆయన మెల్లిగా జేబులోంచి చిన్న డైరీ తీసి రెండు పేజీలు చూపెట్టారు. ఒక పేజీలో 'వదిన కుమారి లీలని పరిచయం చేశారు.' అని వ్రాసివుంది. మరోదాన్లో 'ఇదే స్వర్గమంటే' అని రెండే మాటలు. ఆ స్వర్గం క్రితం రాత్రి కృష్ణ వొడ్డున మనం గడిపిన గంట గురించినదని తెలుస్తూనే ఉంది.

'మీ రెలా తీసుకుంటారో తెలియదు, అయినా ధైర్యం చేస్తున్నా. నేను ఉత్తరం వ్రాస్తే జవాబిస్తారా ?' అరచేతులు ఒకదానిమీద ఒకటి రాసుకుంటూ వాటికేసే చూస్తూ అన్నారు. అంత సిగ్గెందుకో అప్పుడు ! ఇప్పుడు ?!

ఆ తర్వాత ఆరునెలలూ మా ఉత్తరాలు యితర విషయాలతోబాటు మా ఆదర్శాలని గురించి, వాటిని నిలబెట్టుకోడం గురించి, పెళ్లి చేసుకున్నాక కూడా మనో నిబ్బరంతో, పట్టుదలతో ప్రజాసేవలో స్వార్థాన్ని వెనక్కి నెట్టి మా చదువులు సద్వినియోగ పరుచుకోడం గురించీ వాగ్దానాలతో, ప్రమాణాలతో నిండిపోయాయి.

పెళ్లిరోజున ఆశీర్వదిస్తూ, ఇద్దర్నీ యెగతాళి చేస్తూ 'మీ ఇద్దరూ అప్పుడే ఒక విషయంలో వోడిపోయారు, ఇంక మిగతావి ఎంతవరకు ఆచరణలో పెడతారో చూడాలి !' అన్నావు నువ్వు. మేం ఇద్దరం మొగాలు చూసుకొని 'హోటిమి అన్నది

45 వ పేజీ చూడండి




"ఇంతకీ ఈ సినిమాలో హంతకు లెవరో అర్థం కాలేదోయ్ ?"
"ఇంకెవరూ, ఈసినిమా తీసినవాళ్ళే!...జనాన్ని చంపి వదిలిపెట్టారు!"

# అందనిపూలు

12వ పేజీ తరువాయి

మనోస్థైర్యం, ఆత్మవిశ్వాసంలేని వాళ్లకి, మాకు కాదు' అన్నట్టు గుర్తు.

కన్న కలలు నిజమయ్యాయి. కోరుకున్నవన్నీ లభ్యమయ్యాయి. లోటన్నది లేదు. ఇద్దరం ఒక నెల పాటు సౌత్ అంతా తిరిగాం.

ఆహా, నా వివాహ జీవితంలో ఆనందంగా, శాంతిగా, నిశ్చింతగా గడిపిన రోజులు ఏమయినా ఉన్నాయంటే అవి ఆ నెలరోజులే ! అవి జన్మలో ఇంక తిరిగి రావంటే ఎంత బాధ !


ఆ తర్వాత పెద్ద ఇల్లొకటి అద్దెకి తీసుకొని ఇద్దరి పేర్లతో డిస్పెన్సరీ ఓపెన్ చేసి ఆడవాళ్లకి, మగవాళ్లకి వేరే సదుపాయాలు చూశాం. డబ్బుకి ఎవర్నీ నిర్బంధించక పోవడం పేదల దగ్గర ఏం పుచ్చుకోక పోవడం, మిగతావాళ్లు ఆశ వదులుకున్న కేస్‌లు ఒకటి రెండు మా చేతుల్లో విజయవంతం కావడం, ఏ కారణంచేత నంటేనేం, ఏడాది తిరిగేసరికి వూపిరి సలపనంత పని. పనంటే పట్టలేని ఉత్సాహంగా ఉండేది. నేమనుకొన్నది సాధించామన్న తృప్తి, ఉత్తేజం, గర్వం— ఆ ఆవేశంలో కొద్దిపాటి వ్యక్తిగతమైన ఇబ్బందులొచ్చినా లెక్కచేసే వాళ్లంగాదు.


ఒకసారి వూర్లో ఒక పెద్ద మనిషికి చాలా తీవ్రంగా ముంచుకొచ్చింది. ఈయన రాత్రులు, పగళ్లు శాయశక్తులా కృషిచేసి నయం చేశారు. అందుకు కృతజ్ఞతగా కొద్ది రోజులకి ఆయన టౌను హాల్లో చిన్న విందు ఏర్పాటు చేసి, ఆ సందర్భంలో మమ్మల్ని మా ఆదర్శ దాంపత్యాన్ని పొగుడుతూ ఏమేమిటో అన్నాడు. ఆ తర్వాత ఈయన లేచి తమ తరఫునా, నా తరఫునా అందరి యెదుటా ప్రమాణం చేశారు— ఎట్టి పరిస్థితుల్లో నయినా మా ఇబ్బందు లెలాంటివైనా ఆదర్శాలని వదలుకోకుండా వృత్తి ధర్మాన్ని పాటించగలమని ! కొత్త వేడి ! మా ఆదర్శాలు మమ్మల్నెంత బలంగా బంధించాయో తెలియజెయ్యడానికి ఇదంతా వ్రాస్తున్నది.


ఉదయం ఎనిమిది గంటలకి వెళ్లిన వాళ్లం. తిరిగి వచ్చేసరికి ఒంటిగంట, రెండయ్యేది. మళ్లీ నాలుగింటికి వెళ్లడం, ఎనిమిది, తొమ్మిదింటికి తిరిగి రావడం. ఒకోసారి ఇద్దరమూ కలిసి రావడానికి వీలుండేది కాదు. ఇంటికి వచ్చాక కూడా మళ్లా ఏవో పిలుపులు ! ఈ పని ఒత్తిడిలో మా వ్యక్తిగతమైన ఆనందం ఎంతగా దెబ్బతిందో నేనే వేరే వ్రాయక్కర్లేకుండానే నీ కర్థమవుతుంది.

వెన్నెల రాత్రులు, రేడియో కూనిరాగాలు, డాబా మీద విహారాలు, మల్లెపూల వాసనలు, ప్రణయ కలహాలు, ఒకరి చెవుల్లో ఒకరు స్వీట్ నథింగ్స్ మర్మరించడం, పడవ షికార్లు— ఇవన్నీ కలల్లో చూసి ఆనందించాల్సినవిగా మిగిలిపోయాయి. ఇంక సినిమాలు, క్లబ్బుకి వెళ్లడం లాంటివి అసలు యోగం అని వేరే రాయాలా ?

ఒకసారి ఏం జరిగిందనుకున్నావు ! బ్రహ్మాండమైన ఇంగ్లీషు సినిమా అంటే ఎంతో కష్టం మీద వీలు కుదుర్చుకొని బయలుదేరాం. తీరా అంతా సిద్ధమయి కారు దగ్గిరకి వచ్చేసరికి, 'సీరి



యున్ డెలివరీ కేస్' అంటూ యెవరో తయారు.
అప్పుడు నా పరిస్థితి యెలా ఉంటుందో వూహించు. పట్టరాని కోపం వచ్చింది. నాకు తీసుకుపోడి లేదు, వివరించినా తీసుకెళ్లమనాలనుకున్నాను. పి.వాళ్ళు, డబ్బివ్వకలేరు, మిగతా డాక్టర్లకి విజిటింగ్ ఫీజుతో పాటు, కారు పెట్రోలు ఛార్జి, లేబర్ గుర్రం గడ్డి ఛార్జి కూడా ఇచ్చుకోవాలి ! ఇలాంటివే యేవో లక్షా తొంభై కారణాలు ! రాలేనని కొంచెం

# అందని పూలు

గట్టిగా చెబుతారేమోనని వారివంక ఆశగా చూశాను. ఆయన నవ్వు నవ్వుతున్నట్టు చూడ సాగారు. ఇద్దరం అలా ఒకర్నొకరు కాసేపు చూసు కున్నాక, చివరికి ఆదర్శాలవి వదులుకునే చాపలేక 'వెళ్ళు లీలా, ఏం చేస్తాం ! మనిషి ప్రాణంకంటె యెక్కువా, మనసర్దా !' అన్నారాయన.


# బుతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి




పూర్తికోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు వెల రు 11/-
సగంకోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రు 6/50
వి.పి.పి. అదనము
ప్రతిచోట దొరకును

దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును
2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగించదు

MFRS SEENU & CO., MADRAS-21

స్టాకిస్టులు : మెసర్స్. మిట్టషాప్, తిరుపతి.



ఇంకోసారి ఇల్లాగే. ఒక స్నేహితురాలి ఇంట్లో పాపాయి పుట్టిన రోజుకి పెద్ద ఎత్తున 'ఎట్‌హోమ్' ఇచ్చారు. పార్టీలకి, షికార్లకి మోహం వాచిన నేను ఎంతో సర్దుపడి ఉన్న పని అంతా అయిదు గంటలకే తెముల్చుకొని ఇంటికి వచ్చానో లేదో వారి నెన కాలే కబురు ! ఆ రోజు ఉదయం ఎడ్మిట్ అయిన బ్లీడింగ్ కేస్‌కి ఏదో సీరియస్ కాంప్లికేషన్. ఏం చెయ్యడం ? 'ఇద్దరం వెళ్లకపోతే వాళ్ళు బాధ పడతారు, నువ్వు వెళ్ళు' అంటూ ఒంటరిగా వెళ్ళడం నా కిష్టంలేదని తెలిసి బలవంతం చేశారు. తీరా అక్కడికి వెళ్తే, కిలకిలా నవ్వుతూ కలకల్లాడే జంటల మధ్య నేను ఒక్కదాన్నే తోడులేని దాన్నని అనిపించి చిన్నబోయాను. 'ఏరి, మీ వారు రాలేదేం? మీ రొక్కరే వచ్చారేం ? ఏమిటండీ ! ఇంత చదువూ చదివి, ఏ సోషల్ ఫంక్షన్సుకీ రారు ? క్లబ్బులోనూ కనపడరు ! అస్తమానం ఇంట్లోనే యేం చేస్తూ ఉంటారండీ ?'— లక్షా తొంభై ప్రశ్నలు యేం జవాబివ్వగలను ! ఒకోసారి విసుగుతో, నన్ను చిన్న బుచ్చడానికే అలా అడుగుతారేమో అని కోపం వస్తుంది. ముళ్ల మీద కూచున్నట్టు కాసేపు కూర్చొని అందరికన్నా ముందు వచ్చేశాను.

ఎన్నని చెప్పను ! ప్రతి రోజు ఏదో ఒకటి ఎదురయ్యేది. రోజులు గడుస్తున్న కొద్దీ నాలో విసుగు యెక్కువయింది. పని మీద శ్రద్ధ తగ్గింది. గాను చెప్పు జీవితంలా రోజూ ఆస్పత్రి, రోగులు, రోగాలు, మందులు ! ఆ వాతావరణంలోకి వెళ్లడమంటే ఏదో నరకంలోకి తోస్తున్నట్టుండేది. ఒక సర్దా లేదు, సంతోషం అంతకన్నా లేదు. నవ్వుకుంటూ, ఒకర్నొకరు, తృప్తిగా ఆశలు ఫలించిన ఆనందంలో చూసుకుంటూ, కావాలని తాకి సంతోషించే యువజంటల్ని చూసినప్పుడు చెప్పలేని ఈర్ష్య, అసూయ ! పెళ్ళయిన మూడేళ్ళలోనే నా ముచ్చటలు ఇలా తయారయాయి !

మొదట్లో ఆయనెంతో ప్రోత్సాహ పరుస్తుండే వారు ! ఒక పూట యెప్పుడైనా నేను బద్ధకిస్తే తనే నా పాలి ఉత్తరాల్లో మాటలు గుర్తుచేసి మంచిగా కబుర్లు చెప్పి కూడా తీసుకు వెళ్లేవారు. పని మీద నాకన్నా ఆయనకే శ్రద్ధ యెక్కువన్న మాట నిజం.

బాబు కడుపున ఉండగా చివరి నెలలో ఒక రోజు చాలా నీరసంగా ఉండి, ఆ రోజు ఆస్పత్రికి వెళ్లలేననిపించి పడుకుండి పోయాను. ఆయన వెళ్తూ నేనింకా అలాగే ఉండడం చూసి 'రావేమిటి ?' అనడిగారు. నా పరిస్థితి చెప్పాను. ఏమన్నారో తెలుసా ? 'అందుకే ఆడవాళ్లకి చదువులు, ఉద్యోగాలు వద్దు, దేవుడిచ్చి పెళ్ళి, వంటగది చాలన్నారు మనవాళ్ళు !' అంటూ నవ్వి వెళ్లి పోయారు. దగ్గరకి వచ్చి కాస్త చల్లగా మాట్లాడక పోతే పోయె, 'పోనీలే, విశ్రాంతి తీసుకో !' అంటే ఎంత బాగుండేది ? పైగా ఆడవాళ్లందరి గురించి ఆ మాటెందుకు ? నా మనస్సెంత నొచ్చుకుందో తెలుసా ? ఇంక ఎప్పుడూ ఏమయినా పనిమానేసి చెప్పుకోలేదు.

అందుకే బాబు పుట్టాక, ఆ పదిహేను ఇరవై రోజులే ఇంటిలో ఉన్నది. పోనీ అప్పుడైనా, "ఇప్పట్నుంచీ యెందుకు, ఇంక కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకో" అంటారని ఆశించిన నాకు ఆశాభంగం

కేశాలంకరణ పోటీ!
నవనవలాడే మీ దీర్ఘ కేశ సంపదకు మీరు గర్విస్తున్నారా?

అట్లా అయితే కేశవర్ధిని ప్రాడెక్ట్సు (జైలు రోడ్డు కోయంబత్తూరు-1) వారికి, మీరుఉపయోగించిన కేశవర్ధినీ సీసా కార్టన్(పెట్టె)తో మీరు రమణీయంగా చేసుకున్న కేశాలంకరణతో తీయించుకున్న ఫొటోగ్రాఫునుపంపండి ఉపయోగకరమైన బహుమతి పొందండి.

ఆంధ్రప్రదేశ్ పౌరులకు మాత్రమే

ముగింపు తేదీ 31 డిసెంబరు 1964

* ప్రతి ఫొటోగ్రాఫును ఒక న్యాయనిర్ణేతలబృందం పరిశీలించుతారు. వారిదే తుది నిర్ణయం.



కావడమే కాకుండా ఇంకా క్రొత్త ఇబ్బందులు ఎదురయ్యాయి. పిల్లవాడిని కనిపెట్టుకుండ డానికి ఒక ఆయాని కుదిర్చాను. ఆయాని పెట్ట డం ఆయన కిష్టంలేదు. అప్పుడప్పుడు కొంచెం హేళనగా అంటూండేవారు— ఈ రోజుల్లో తల్లుల బాధ్యత కనడంతోనే తీరిపోతుందని ! అటు వాడిని చూసుకుంటూ, ఇటు పని వదలకుండా ఉండడం ఎలా సాధ్యపడుతుందన్న విషయం ఆయన కెలా తట్టలేదో అర్థం కాదు. ఆ రోజు లెలా గడిచాయో ఇప్పుడు తల్చుకుంటే ఆశ్చర్యమేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనైనా నా పని మానకూడదన్న పంతం నేను వదల లేదు. ఆయనకి పని మానిపించగల ధైర్యం లేనప్పుడు నా వాదనేమైనా అంగీకరిం చారా ? పెళ్ళిముందు, పెళ్ళయాక అందరి ముందూ అన్ని పెద్ద పెద్ద మాటలు పల్కిన వారికి ఇంత త్వరలో 'భార్యచేత పని మానిపించి ఇంటో కూర్చో బెట్టారని' అందరూ ఎక్కడ మాట అంటారని ఒకమాదిరి భయం ! కాని అలా కాకుండా ఇంట జరిగే తీరుని చూసినప్పుడు ఆయనలో చికాకు, విసుగుదల రకరకాల రూపాల్లో వ్యక్తమయ్యేది. ఒక్కోసారి నేనూ ఓర్పుని కోల్పోతే చిన్న చిన్న చిటపటల్తో మొదలై ఒకోసారి గాలివానగా మారడం మామూలు !

ఇంటో ఉండి అన్నీ చూసుకుంటూ చెప్పినే పని వాళ్ళు సరిగా చెయ్యరుగదా ! అలాంటిది ఇద్ద రం, రోజులో పదిగంటలు బయట తిరుగుతూంటే ఆయా పనివాళ్ళని సరిగ్గా చూడక పోవడం, వంటవాడు వంట తగల బెట్టడం, జరగక ఏమవు తాయి ! నాకూ్క్కడా ఈ పరిస్థితి అంటే రోతగా ఉండేది. ఒకసారి ఆస్పత్రి నుంచి కొంచెం తొందర గా ఇంటికి తిరిగొచ్చిరాగానే, 'ఛీ, దిక్కుమాలిన పిల్లలు ! ఒక్క నిమిషమైనా ఎడంకోనియరు !' అన్న ఆయా మాటలు వినిపించాయి. పూరందరి పిల్లల కైనా గోర్ణాలకి శుద్ధి చేస్తున్నాననుకొనే నేను నా పిల్లల్ని ఆయా చేతిలో పెట్టి, వాళ్ళని దిక్కులేని వాళ్ళని చేశాను ! ఆ తర్వాత ఆయాని ఏమని మాత్రం ఏం లాభం ! నాలో అది రగిలించిన మంట అలా రగుల్తూనే ఉంది ఇప్పటిదాకా ?

ఒకసారి మేం ఇద్దరం అప్పుడే ఇంటికి వచ్చి టీ తాగుతున్నాం. బయట బాబు ఎవర్నో తిట్టు న్నాడు— ఇంటా వంటా యెరుగని బూతులు !

'వెల్‌డన్, బాయ్ !' అన్నారు నాకేసి నవ్వుతూ చూసి. ఆ వ్యంగ్యంలో 'చూశావా, నీ పెంపకమెలా ఉందో !' అన్న హేళన ధ్వనించింది. వాడిని పట్టు కుని ఉతికాను. నా మీద నాకే కలిగిన కోపాన్ని ఆక్షణంలో అలా తీర్చుకో గలిగాను కాని, ఈ పరి స్థితికి ఎలాగో స్వస్తి చెప్పాలన్న తీవ్రమైన కోరిక ఎప్పటికన్నా బలపడ్డంది.

ఇలా కూర్చొని వ్రాస్తూంటే వేలకొద్దీ సంఘటనలు ఎన్నెన్నో స్మృతిపథంలో మెదుల్తున్నాయి ఎన్నని రాయను ? అన్నిటికీ పరిష్కారం, మనం కష్టపడుతోన్న బాధలన్నిటికీ ఉండదు. అలా మిగిలినవాళ్ళు ఇలాగే ప్రతుకు నరకం చేసుకొని బాధ పడలేరో !

చివరికి ఈ రోజు ఏమైందో తెలుసా ?

సరిగ్గా ఒంటి గంటకి ఎవరికో ప్రాణం మీది కొచ్చిందంటే బయటికి వెళ్ళాను. మూడో అర్థ

# అందని పొలు

గంటకి ఆయన ఇంటికి వచ్చారు. వాయర్ ఆయన కిష్టంలేని కూర చేశాడు. మిగతావి తగలబెట్టాడు. అదేమని అడిగితే 'అమ్మగారు నాకు బాగా నేర్ప నంపింది చెయ్యమన్నారు, ఇది చేశాను' అని జవా బిచ్చాడు. అంతకు ముందు వాకిట్లో పాపాయి మట్టిలోకి పాకి ఆ యెండలో ఒళ్ళంతా మురికి చేసుకొని దొర్లుతూంటే, ఆయా దూరంగా నిద్రపోతూండడం చూశారు. ఇంక ఆయన కెలా ఉంటుందో వూహించు.

రెండింటికి నేను తిరిగి వచ్చేసరికి ఆయన గబ గబా గదిలోకి వెళ్తున్నారు. అన్నం వదిలి వెళ్ళి పోయాగన్నాడు వాయర్. ఏం జరిగిందీ నాకు తెలియదు. నేనూ ఆకలి మీద చికాకులో ఉన్నాను.

వెనకాలే గదిలోకి వెళ్ళి నెమ్మదిగా అడిగాను— ఏమయిందని.

"ఏముంది అవడానికి ?" అని జవాబు.

"అన్నం వదిలేసి వచ్చేశారేం ?"

"అందుకు నీకు సంజాయిషీ ఇచ్చుకోవాలా ?"

"ఎందుకంత కోపం ! ఏదో పొరబాటు జరిగింది. వాడితో చెప్పకపోవడం నా తప్పు. క్షమించండి. రండి కలిసి కూర్చుందాం." నాలో ఓర్పు క్షణ క్షణా నికీ తొక్కుడుగా దిగజారుతున్నా సాధ్యమైనంత శాంతంగా అన్నాను.

"తప్పువాది, నన్నిలా వదిలెయ్ ! నిన్ను క్షమించ డానికి నేనెవర్ని ?" ఆ కంఠంలో తీవ్రత చూసి నేను కొద్దిసేపు మాట్లాడలేదు.

"ఇద్దరం బయటికి పోతున్నప్పుడు ఇలాంటి వేవో జరుగుతుంటాయి సర్దుకోక పోతే యెలా ! రోజూ ఇలా ఏదో ఒకటి జరుగుతూనే ఉంటే ఇంక అయినట్టే !"

"ప్రపంచంలో మిగతా అంతా ఇంటోనూ బయటా నెగ్గు కొట్టుకోవడం లేదూ ! చేతకా పోతే సరి !"

నా చేతకానితనాన్ని గురించి ఆయన మాట్లాడి నప్పుడు భరించగల శాంతం నాకు లేకపోయింది.

"ప్రపంచంలో అంతా మీలా కాస్త పని చెట్లు చేసుకొని, ఇల్లు నరకం చెయ్యరు !"

"పిల్లలు ఇద్దరూ దిక్కు మొక్కులేని వాళ్ళలా మట్టి కొట్టుకు పోతూంటే 'కాస్త' బాగుందన్న మాట నీకు ! వాళ్ళవంకెప్పుడన్నా చూశావా ? ఇంట్లో అన్నీ ఎలా తగులడి పోతూన్నాయో నీకే మన్నా పట్టోందా ?. . . ."

"పిల్లలు నా ఒక్కదానికే కాదు, మీకూను. నావెంత బాధ్యతో మీదీ అంతే. ఇంట్లో విషయాలు మీరు మాత్రం పట్టించుకున్నారా ? అసలు మీలాగే నేనూ పని చేస్తున్నదాన్ని మీకు లేని తీరిక నాకెక్కడి దనుకున్నారు ? ఎలాంటి పరి స్థితుల్లోనైనా, వ్యక్తిగతమైన ఇబ్బందులెలాంటి వైనా, వృత్తి ధర్మాన్ని అతిక్రమించ కూడదని మీరేగా నీతి బోధ చేసింది !. . ." ఆయన మాటల్ని తిరిగి అప్పజెప్పాను.

ఆయన వెంటనే లేచి బట్టలు వేసుకున్నంత సేపూ నాలో ఇన్నేళ్ళ నుంచీ అణిగి ఉన్న మంట అంతా వెళ్ళగక్కాను. ఆయన మొగం ఎర్రబడు తూంటే, కనుబొమ్మలు ఇంకా ఇంకా ముడుచుకు


[illegible] కలిగింది.

చివరికాయన, "గో టు హెల్ విత్ యువర్ ప్రొ ఫెషన్ అండ్ యువర్ ఐడియల్స్ !" అని శపించినట్టు అనేసి బయటికి వెళ్ళిపోయారు.

ఈ ఉత్తరం రాసేవేళకి తొమ్మిది కావస్తోంది. ఇప్పటివరకు ఆయన రాలేదు. నా మనసెంత బాధ పడుతోందో నీకు నేను వేరే రాయాలా ?

ఏమిటలా పసివాళ్ళలాగ, సరిదిద్దుకో గల


మంచి
కారట్




బ్లేడులు
తక్కువధర
4 న.పై
మాత్రం
అన్నిచోట్ల దొరకును
ఓరియంట్ కాస్మెటిక్సు
ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు

డాక్టర్ వృత్తి చేయండి



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి:

**Indian Homoeopathic College,**
(APW), JULLUNDUR CITY

పండిత
డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

తామరకు

లిచెన్సా

సుప్రసిద్ధమైన
జర్మన్ నిపారిణి
ప్రతిచోటా డాక్టర్లు
సిఫారసు చేస్తారు.
ఈ క్రిందివాటికి చిరపాయికరమైనవి
అమోఘము అగు శ్రీఘ్రనివారిణి

- పుళ్లు
- కాలివ్రేళ్ల మధ్యపాసిన పుళ్లు
- మడమపగుళ్లు
- చాకలి గజ్జి
- మొటిమలు ఇంక ఇతర చర్మరోగములు

అసలు జర్మన్ సూత్రాన్ని అనుసరించి ఇండియాలో పిరిచే తయారు చేయబడును

ది డాలర్ కంపెని

337, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.1
పెద్ద కెమిష్టులు అందరివద్ద లభించగలదు

3DOL-1 TG




**ఉత్తమ చికిత్స**

ఏకారణముల చేతనైనా నరముల బలహీనత చెందినచో వెంటనే15 నయాపైసల స్టాంపుతో మమ్ములను సంప్రదించండి:

డా. ఎ. పూర్ణచంద్రరావు,
N.D.F.N.F-U. (Ceylon)
సెక్సుస్పెషలిస్టు,నాగేశ్వరరావు పంతులురోడ్,
పూర్ణాపిక్చర్సువద్ద.గాంధినగరం,విజయవాడ3

ఫోల్డింగ్ 50 షాటు పిస్టల్

లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్, దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది. ఆటోమేటిక్ 50 షాట్లు ఏర్పాటు గలదు. తేలికైనది. ఇందు నుండి వెలువడు నిప్పురవ్వలు మిమ్మును కాపాడును. ధర: 50 షాట్లు గల నెం.33 రు.13/50 జర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు. 3/50. అదనపు షాట్లు 100 కి రు. 5/-.




SULEKHA TRADERS (ATP)
PHAPALA, ALIGARH.

మంచి పుస్తకాలు

అద్భుత హాస్యకథలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నివందల చిన్నకథలున్న గొప్పపుస్తకం వెల రూ3 50
చేతిపనులు: పరిమళాలు, విలాసవస్తువులు వివిధ మందులు, ఎన్నోరకాలు, సులభంగాచేసే మార్గాలు రూ3 50
జీవిత రహస్యాలు: మీ దాంపత్యసుఖ జీవితానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ3-50
అమ్మక రహస్యాలు: వ్యాపారంద్వారా మంచి లాభాలతో ధనసంపాదనకు అనేక కొత్తదారులు రూ 6 00
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే మీకు కావలిసినవి వి.పి పోష్టులో పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు. ఆంధ్ర.

మధుస్నేహ రక్తశుద్ధి మాత్రలు

దీర్ఘకాల సవామేహములు, కురుపులు, తెల్లమచ్చలు, నల్ల రాగిరంగుమచ్చలు, కాళ్ళుచేతుల మంటలు, తిమ్మెరులు, గజచర్మము, కీళ్ళనొప్పులు, శోభిమచ్చలు, గ్రంథులవాపు, మానిపుండ్లు హరించును. 20 దినముల మాత్రలు, తైలం వెల రు 10/- పోష్టు వేరు.

కన్సల్టింగు ఫిజిషియన్
డా. మూర్తి పూర్ణచంద్రరావు,
చర్మరోగనిపుణ, చరకాశ్రమం—సత్యనారాయణపురం,
విజయవాడ—3.

# అందని హాలు

సహృదయత లేకండా, బతుకు బండలు చేసుకుంటున్నారని ఆశ్చర్యపోతున్నావా ? ఏం చెయ్యమంటావు, లశా ? నాకూ పని మానెయ్యాలనుంది. ఇంతదాకా చేసిన మానవసేవ చాలు. చేతకానప్పుడు ఏం చేస్తాం ! కాని ఆయనతో ఆ మాట చెప్పడానికి నాకు మనస్కరించడం లేదు. నా పరిస్థితి అర్థం చేసుకో. దీన్ని అహంసే అనుకో. కాని మేం ముందు అనుకొన్న మాటల్ని ఆచరణలో పెట్టలేక పోవడంతో మొదటి అడుగు నాదేనని తెలిపోవడం నా వల్లగాదు. బహుశా ఆయునది ఇదే పరిస్థితేమో !

ఇదొక పీట ముడి. ఇందులోంచి బయట పడగల మార్గం నువ్వు చూపెట్టగలవనే ఆశతో నీకీ ఉత్తరం వ్రాస్తున్నాను. మేం ఇద్దరం నీకు కావల్సిన వాళ్లమే కాకుండా, నువ్వు ఇద్దర్నీ బాగా యెరుగుదువు. చెప్పగల దానివి నువ్వు.

ఏదో ఒకటి చెప్పు.

నీ
లీల."

*  *  *

టేబిల్ మీద చేతుల్ని మడిచి తల ఆన్చి పడుకున్న లీలకి కలలో ఎవరో తల నిమురుతున్నట్లు అనిపించింది. ఆ తర్వాత ఆ స్పర్శ వాస్తవంగా తచ సాగింది క్రమేపీ. ఉలిక్కిపడి తల యెత్తింది.

టేబిల్ మీద కూర్చొనున్నాడు వేణు. ఆమె తల అతని ఒడిలో ఉంది.

"ఎంత సేపయింది, వచ్చి ?" లేచి నిలబడి అడిగింది.

"ఇప్పటిదాకా ఇలా పడుకున్నావా ? ఏం చేస్తున్నావు ?"

లీల తల దించుకుంది అతని చేతిలో ఆమె రాసిన ఉత్తరం కాగితాలు ఉన్నాయి. అతనది చదివాడని తెలుస్తూనే ఉంది.

"ఇలారా !"

అతన్ని గట్టిగా హత్తుకుని కళ్లు మూసుకుంది లీల.

"నా పిచ్చి లీలా !" అతని పెదాలు ఆమెనుదుటినీ, చెంపల్నీ, చెవుల్నీ, జుట్టునీ గట్టిగా అదిమాయి. "నిన్ను చాలా బాధ పెట్టాను, లీ, క్షమించవూ !"

మాట్లాడగల స్థితిలో లేదు లీల. ఆమె చెంపల్ని కన్నీరు ధారలు కట్టాయి.

"నేనే వోడిపోయానని ఒప్పుకుంటున్నాను. రేపట్నుంచి నీ పని నేనే చూస్తాను, ఇంట్లోనే ఉండు. పని నీకు బాధ్యత కాకూడదు. హాబీగా నీకు తోచినప్పుడు ఏవో ఒకటి రెండు కేసులు చూస్తూండు. సరేనా ?" కాసేపు పోయాక అన్నాడు వేణు, పక్కని జేరుతూ.

*  *  *

"అన్నట్లు నీ ఆప్త మిత్రురాలికి మనసు విప్పి వ్రాసుకున్న ఉత్తరం ఇలాతే, దారిలో పోస్టు చేస్తాను." మర్నాడు హాస్పిటల్‌కి వెళ్లేముందు నవ్వుతూ అన్నారు.

"అది చించెయ్యడం, పని మనిషి చెత్తబుట్టకి జేర్చడం కూడా అయిపోయింది, మీకా శ్రమ అక్కర్లేదు లెండి." నవ్వింది లీల.